బయోడిగ్రేడబుల్ సంచులను వ్యాపారికి అందజేస్తున్న జగ్గారావు, పూజారులు, యువజన సంఘం నాయకులు

మేడారంలో ప్లాస్టిక్ నిషేధం

పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు

తాడ్వాయి, జూన్ 16: వనదేవతలు సమ్మక్క-సారలమ్మ కొలువుదీరిన మేడారంలో ప్లాస్టిక్‌ను నిషేధించినట్లు పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు అన్నారు. ఆదివారం ఆయన పూజారులు కాక సారయ్య, కొక్కెర రమేశ్, యూత్ అధ్యక్షుడు సిద్దబోయిన భోజారావు, ఉపాధ్యక్షుడు అలం వెంకటేశ్, సిద్దబోయిన రవీందర్‌తో పాటు అభ్యుదయ యువజన సంఘం ఆధ్వర్యంలో మేడారంలో దుకాణాలు నడుపుతున్న వ్యాపారుల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ సంచులు అమ్మడం నిలిపివేసి బయోడిగ్రేడబుల్ సంచులను వాడాలని సూచించారు. పర్యావరణానికి ఎలాంటి హాని చేయని బయోడిగ్రేడబుల్ సంచులు ప్రజలు వాడాలని జగ్గారావు అన్నారు. అనంతరం బయోడిగ్రేడబుల్ సంచులను వ్యాపారులకు అందించారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఘనంగా అ'పూర్వ' సమ్మేళనం

గణపురం, జూన్ 16: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాలలో ఘనంగా జరిగింది. రెండు దశాబ్దాల తర్వాత కలుసుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులతో నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనంతో కలుసుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థులందరూ ఒకరికొకరు సాయం చేసుకోవాలని సూచించారు. నాటి గురువులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు రంగారెడ్డి, సామంతుల వీరయ్య, బాలరాజు, దేసు సతీష్, శ్రీనివాస్, పోతార్ల సతీష్, రాచకొండ సాంబయ్య, జమ్మూనాయక్, సంపత్, సూర్యకుమారి, అరుణ, పూర్వ విద్యార్థులు జీడి రాజ్‌కుమార్, ముత్యాల రమేశ్, నరేశ్, మోరె కుమార్, గండు మహేందర్, ఎర్రగొల్ల రాజు, పసుల సతీష్, రవీంద్రచారి, మొగిలి, తరాల రమేశ్, స్రవంతి, రజిత, భాగ్యలక్ష్మి, సరిత, మమత, స్వప్న, భాగ్యలక్ష్మి, సృజన, అరుణ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

వాజేడు, జూన్ 16 : ఏటూరునాగారం జడ్పీహెచ్‌ఎస్ 1991-92 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు స్నేహితుడి కుటుంబానికి ఆదివారం ఆర్థికసాయం అందించారు. మండలంలోని చెరుకూరుకు చెందిన సోనప తిరుపతి ఈనెల 7న గుండెపోటుతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న స్నేహితులు రూ.17, 100 బాధిత కుటుంబానికి అందించారు. పూర్వ గురువులు కిషన్‌రావు, స్నేహితులు మహేశ్, రవీందర్, శ్రీనివాస్, చందు, వెంకటేశ్వర్లు, ఈశ్వర్‌రావు, హేమసుందర్, రజిత, విజయలక్ష్మి, స్వరూపరాణి, భవాని, విజయశ్రీ, రాజేశ్వర్, గోపి, గణేశ్, భాస్కర్, సారయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

లారీ ఢీకొని ఒకరి మృతి

కాళేశ్వరం, జూన్ 16 : మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రావిటీ కెనాల్ వద్ద బీరసాగర్‌కు చెందిన జైనీ మదునయ్య (55) లారీ ఢీకొని మృతిచెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మదునయ్య కాటారం మండలం ఊట్లపల్లి పోచమ్మ దేవాలయానికి వెళ్లి వస్తుండగా కాళేశ్వరం సమీపంలోని గ్రావిటీ కెనాల్, జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టారు. దీంతో మదునయ్య అక్కడికక్కడే మృతిచెందగా ప్రయాణికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై భవానీ సేన్ పరిశీలించి మహదేవపూర్ దవాఖానకు తరలించారు. మృతుడికి భార్య, కుమారులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

WANTED

jobs Apply Now!

★ Urgent Requirement for Corporate DSA Office Fresher & Exp. Female Tele-Callers, Quali: 12th & Best Talking Skills. Vacancies-30, Sal+Incentives etc., Job Location: HNK. Cont: 9032744373.
NTW-7701

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

జిల్లా అభివృద్ధికి కృషి

బాధ్యతలు చేపట్టిన ములుగు, జయశంకర్ జిల్లాల కలెక్టర్లు

మంత్రికి మొక్కను అందజేస్తున్న కలెక్టర్ దివాకర, కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ

ములుగు, జూన్ 16 (నమస్తే తెలంగాణ): జిల్లా అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. ప్రభుత్వం చేపట్టిన నియామకాల్లో ములుగు జిల్లాకు బదిలీపై వచ్చిన ఆయన ఆదివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఏవో రాజ్‌కుమార్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. అదనపు కలెక్టర్లు డాక్టర్ శ్రీజ, సీహెచ్ మహేందర్‌జీ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, అధికారులు నూతన కలెక్టర్‌కు మొక్కలు అందించి, శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు జిల్లాలో అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని తెలిపారు. త్వరలో శాఖల వారీగా సమీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో డీపీఆర్వో ఎండీ రఫీక్, తహసీల్దార్ విజయ్‌భాస్కర్, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

మంత్రిని కలిసిన కలెక్టర్

ములుగు రూరల్ : కలెక్టర్‌గా టీఎస్ దివాకర ఆదివారం బాధ్యతలు చేపట్టిన తర్వాత మంత్రి సీతక్కను జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందించారు.

బాధ్యతలు చేపట్టిన రాహుల్‌శర్మ

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న అధికారులు

భూపాలపల్లి రూరల్: జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషిచేస్తానని, ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా చూస్తానని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా ఉన్న 2017 బ్యాచ్‌కి చెందిన ఆయన్ను ప్రభుత్వం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్‌గా బదిలీ చేయగా ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో బాధ్యతలు చేపట్టారు. అన్ని శాఖల అధికారులు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన నివేదికలు అందించాలని, త్వరలో శాఖల వారీగా సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. అందరి సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధిలో రోల్ మోడల్‌గా నిలిపేందుకు కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూస్తానని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జయశంకర్ జిల్లాలో భారీ వర్షం

- **పంగిడిపల్లిలో కూలిన చెట్లు, విరిగిన స్తంభాలు**
- **జిల్లా కేంద్రంలో దంచి కొట్టిన వాన**

టేకుమట్ల: పంగిడిపల్లిలో విరిగిపడిన చెట్టు

టేకుమట్ల: పెద్దంపల్లిలో ఎగిరిపోయిన రేకులు

టేకుమట్ల/కృష్ణకాలనీ, జూన్ 16 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆదివారం సాయంత్రం పలు చోట్ల భారీ వర్షం కురిసింది. టేకుమట్ల మండలంలో బలమైన గాలులు బీభత్సం సృష్టించాయి. పంగిడిపల్లిలో పోచమ్మ గుడి వద్ద వేపచెట్టు, విద్యుత్ స్తంభాలు కూలి మెయిన్ వైర్లు తెగిపోయాయి. పెద్దంపల్లిలో

టేకుమట్ల: పంగిడిపల్లిలో విరిగి విద్యుత్ స్తంభం

నాగపురి మల్లయ్య ఇంటిముందు వేసిన రేకులు ఎగిరిపోయాయి. ఇంటి వెనుక ఉన్న పొన్నమనేని లక్ష్మణరావు ఇంటిముందు పడి కారుకు తగిలాయి. ఉరుములు, మెరుపులతో పిడుగులు పడ్డాయి. చీకటి పడడంతో కరెంట్ లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో ప్రారంభమై ఒక్కసారిగా దంచి కొట్టింది. సుమారు గంటపాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. వర్షం కురుస్తున్నంత సేపు జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారితోపాటుగా కాలనీల్లో రోడ్లన్నీ వరదతో నిండిపోయాయి.

కృష్ణకాలనీ: జిల్లా కేంద్రంలో కురుస్తున్న వర్షం

స్వయంకృషి మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

నూతన కమిటీ సభ్యులు

భూపాలపల్లి రూరల్, జూన్ 16: జిల్లా కేంద్రంలోని రామాలయంలో ఆదివారం స్వయంకృషి మున్నూరు కాపు సంఘం సుభాష్‌కాలనీ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం అధికార ప్రతినిధి సుంకరి గోవర్ధన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వయంకృషి మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా భాస్కరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా దేవరకొండ మధు, మేడ వెంకటస్వామి, జనరల్ సెక్రటరీగా కోట్రంగి నాగార్జున, జాయింట్ సెక్రటరీగా గంపల దేవేందర్, ఆర్గనైజ్ సెక్రటరీగా లట్ట శ్రీను, భాస్కరి భరత్, కోశాధికారిగా భాస్కరి సుధాకర్, సలహాదారులు తోట శ్రీనివాస్, లక్కం దేవేందర్, బర్ల రవీందర్, సూర బుచ్చన్న, భాస్కరి తిరుపతి కుమార్, సూరం రవీందర్‌ను ఎన్నికయ్యారని వివరించారు.

ఎన్టీఆర్ విగ్రహాన్ని మరోచోట ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రావణ్‌కుమార్

మంగపేట, జూన్ 16: ఎన్టీఆర్ విగ్రహాన్ని మండల కేంద్రంలోని గంపోనిగూడెం క్రాస్‌రోడ్డులో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కాకుండా మరో ప్రదేశంలో ఏర్పాటు చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. ఆయన ఆదివారం సాయంత్రం విలేకరులతో మాట్లాడారు. ఇక్కడ తెలంగాణ అమరవీరుల స్థూపం ఉండేదని, లారీ ఢీకొట్టగా కూలిపోయిందని గుర్తుచేశారు. అనివార్య కారణాల వల్ల స్థూపం నిర్మాణ ప్రక్రియ ఆలస్యమైందని, త్వరలోనే నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని అర్థం చేసుకొని ఎన్టీఆర్ విగ్రహాన్ని మరో ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకు తాము కూడా పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. కాగా, సెలవురోజైన ఆదివారం అనుమతులు లేకుండా కొందరు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటుకు యత్నించడం సరికాదని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కబ్బాక శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్అండ్‌బీ నిబంధనలకు విరుద్ధంగా మెయిన్ రోడ్డుపై విగ్రహం ఏర్పాటు చేయొద్దన్నారు. రాష్ట్ర కార్యదర్శులు చింత కృష్ణ, పాయం జానకీ రమణ, మడకం చిట్టిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఎట్టి రాజబాబు, సిద్దబోయిన సర్వేశ్, కోరెం మొగిలి పాల్గొన్నారు.

జయశంకర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

మాట్లాడుతున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ రాష్ట్ర అధ్యక్షుడు భద్రయ్య

కృష్ణ కాలనీ, మే 16: జయశంకర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ల భద్రయ్య అన్నారు. వినికిడి లోపం ఉన్న వారికి ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆధ్వర్యంలో వినికిడి పరికరాలను పంపిణీ చేశారు. జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సామాజిక సేవా కార్యకర్త ఐలి మారుతి ఆధ్వర్యంలోని జయశంకర్ ఫౌండేషన్ అనేక సామాజిక సేవలు చేస్తోందని తెలిపారు. జిల్లా ప్రధాన ఆస్పత్రిలో రోజూ 250 మందికి అన్నదానం, మోరంచపల్లి వరద బాధితులకు సేవలు, చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్లు, వృద్ధులకు కంటి ఆపరేషన్లు, అనాథలను చదివించడం, పేద విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ కోచింగ్, ఉచితంగా కృత్రిమ కాళ్ల బహూకరణ, ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం చేయడం వంటివి చేయడంపై అభినందనలు తెలిపారు. జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి మాట్లాడుతూ వినికిడి లోపం ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య, జిల్లా అధ్యక్షుడు దుంద్ర కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు స్వామి యాదవ్, సంయుక్త కార్యదర్శి శిలాపాక నరేష్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు విజయగిరి సమ్మయ్య, భీమనాధుని సత్యనారాయణ, జయశంకర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, సభ్యులు చింతకింది రాజు, కొత్తపల్లి రాజు, బోనాల మధు, ప్రవీణ్, ప్రతాప్, మధు పాల్గొన్నారు.

అధికారులకు సన్మానం

ఏఎస్పీని సన్మానిస్తున్న ట్రస్ట్ బృందం

మంగపేట, జూన్ 16: ఏటూరునాగారం ఏఎస్పీ మహేశ్ గీతె బాబా సాహెబ్, సీఐ రాజు, తహసీల్దార్ వీరస్వామి, సీఐ రాజు, ఎస్సైలు రవికుమార్, కృష్ణప్రసాద్, నాయబ్ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావును ఆదివారం జ్వాలా ట్రస్ట్ బృందం శాలువాలతో సన్మానించింది. వీరు గత మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర, ఇటీవల జరిగిన ఎన్నికల్లో విధి నిర్వహణలో సమర్థంగా పనిచేశారని కొనియాడారు. జ్వాలా ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేశ్, ప్రధానకార్యదర్శి మునిగాల రాకేశ్, సభ్యులు సయ్యద్ బాబా, రోహిత్, సాయిసూర్య, రాజు, రాము, సతీష్, శ్రీను, ఆదినారాయణ పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లను పంపిణీ చేయాలి

మద్దతు తెలుపుతున్న నాయకులు

కృష్ణకాలనీ, మే 16: పట్టణంలోని 11వ వార్డు భాస్కర్‌గడ్డలో నిర్మించిన 462 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద పలువురు ఐదు రోజులుగా ధర్నా చేస్తుండగా 5వ రోజు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు మద్దతు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించగా దరఖాస్తులు స్వీకరించి అర్హులైన 392 మందిని ఎంపిక చేసి డ్రా పద్ధతిలో బ్లాక్, ఫ్లోర్, నంబర్లు ఆగస్టు 8న ఇచ్చారని, ఆగస్టు 9న నాటి మంత్రి కేటీఆర్ ప్రారంభించి ముగ్గురికి పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. ఆ తర్వాత అసెంబ్లీ ఎలక్షన్ కోడ్ రాగా మిగతా వారికి పట్టాలు ఇవ్వలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. వెంటనే తమకు పట్టాలు ఇస్తే ఇక్కడే నివసిస్తామని తెలిపారు. జిల్లా నాయకులు బొల్లి బాబు, గాజుల భిక్షపతి, నోముల శ్రీనివాస్, అంతర్పుల సురేష్, వనపాకల కుమార్, శిల్పంగా చంటి, బాధితులు రేణిగుంట్ల నరేశ్, సతీష్, శారద, కుమార్, దేవేందర్ పాల్గొన్నారు.

కామాంధుడిని ఉరితీయాలి

దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

కృష్ణకాలనీ, మే 16: బాలికపై లైంగికదాడి చేసి, హత్య చేసిన వ్యక్తిని ఉరి తీయాలని ఏఐఎస్‌ఎఫ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, కుదుదుల వెంకటేశ్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్రపల్లిలో ఆరేళ్ల చిన్నారిపై లైంగికదాడి, హత్య ఘటనను నిరసిస్తూ జయశంకర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఏఐటీయూసీ నాయకులు నిరసన, ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కామాంధుడి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం రైస్‌మిల్లులో పనిచేస్తూ జీవిస్తున్నారని, బిహార్‌కు చెందిన మిల్లు డ్రైవర్ వినోద్ మిల్లు ఆవరణలో తల్లి పక్కన పడుకొని నిద్రిస్తున్న ఆరేళ్ల చిన్నారిని ఎత్తుకెళ్లాడని, అత్యాచారం చేసి, గొంతునులిమి హత్య చేశాడని తెలిపారు. ఈ ఘటనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. వెంటనే స్పందించి అతడిని పోక్సో చట్టం కింద కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్‌ఎఫ్, ఏఐటీయూసీ నాయకులు పోతుల పవన్, పంగ మహేందర్, జడల రాజేశ్వరి, గోలి లావణ్య, రేవెల్లి రాధిక, ఓంకార్, మాతంగి దిలీప్, ఇందారపు అరవింద్, చల్లూరి రక్షిత పాల్గొన్నారు.

గుమ్మడిదొడ్డిలో ఘనంగా 'ఎల్లనంపుడు'

వాజేడు, జూన్ 16 : మండలంలోని గుమ్మడిదొడ్డిలో ఆదివారం గ్రామస్తులు ఎల్లనంపుడు పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఆచార ప్రకారం ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించారు. పొలాల్లో వరి నాటు వేసే ముందు గ్రామస్తులు ఈ పండుగ జరుపుకుంటారు. గ్రామ పొలిమేరలో బూరకచెట్లకు మామిడి తోరణాలు కట్టారు. ఇలా చేయడంతో గ్రామంలోకి ఎలాంటి చెడు ప్రవేశించదని నమ్మ తుంటారు. గ్రామస్తులు శివారులో చక్రాల బండి పెట్టి, అక్కడ మేకలు, కోళ్లు బలిచ్చి ముత్యాల మ్మకు పూజలు చేసి, మొక్కులు చెల్లించారు. నాగారంలో మహిళలందరూ కలిసి స్థానిక గోదావరి నదికి వెళ్లి బిందెలతో గోదావరి జలాలను తీసుకొచ్చి గ్రామదేవతలైన ముత్యాలమ్మ, పోచమ్మ, శ్రీరాములవారి విగ్రహం, ఆంజనేయస్వామి విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

మల్లూరులో ప్రభుత్వ సలహాదారు పూజలు

మంగపేట, జూన్ 16: మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో ఆదివారం సాయంత్రం ప్రభుత్వ సలహాదారు(పబ్లిక్ రిలేషన్స్) హర్కు వేణుగోపాల్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ సిబ్బంది మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు, రాజశేఖరశర్మ, పవన్ కుమార్‌ఆచార్యులు గర్భాలయంలో అర్చనలు చేసి, ఆశీర్వచనాలు, స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ఏటూరునాగారం ఏఎస్పీ మహేశ్‌గీతే బాబాసాహెబ్, ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్సై రవికుమార్, మాజీ చైర్మన్ ముకుందం పాల్గొన్నారు.

పోలీసుల చొరవతో గ్రామానికి గోదావరి నీళ్లు

వాజేడు, జూన్ 16: మండలంలోని తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కొత్తటేకులగూడెం గ్రామానికి పోలీసుల చొరవతో గోదావరి తాగునీరు అందింది. గోదావరి తాగునీరు అందక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకున్న ఎస్పీ శబరీష్ సమస్య పరిష్కరించాలని స్థానిక పోలీసులను ఆదేశించారు. దీంతో ఆదివారం వెంకటాపురం సీఐ బండారు కుమార్, పేరూరు ఎస్సై గోర్ల రమేశ్ దెబ్బతిన్న పైపులైన్‌ను జేసీబీ సాయంతో వేయించి, గోదావరి నీళ్లు వచ్చేలా చేశారు. పోలీసులు తాగునీటి సమస్య పరిష్కరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లాలో 14 మంది ఎస్సైల బదిలీ

ములుగు, జూన్ 16, (నమస్తే తెలంగాణ): జిల్లాలోని పలువురు ఎస్సైలను బదిలీ చేస్తూ కాళేశ్వరం, రామగుండం జోన్-1 ఐజీ ఆదివారం ఉత్తర్వులను జారీ చేశారు. వాజేడు ఎస్సై సీహెచ్ వెంకటేశ్వర్‌రావును ములుగు ఎస్సైగా, ములుగు ఎస్సై కే వెంకటేశ్వర్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు. వీఆర్‌లో ఉన్న రుద్రారపు హరీశ్‌ను వాజేడు ఎస్సైగా, వీఆర్‌లో ఉన్న తాజొద్దీన్‌ను ఏ టూరునాగారం ఎస్సైగా, అక్కడ పనిచేస్తున్న కృష్ణ ప్రసాద్‌ను పేరూరు ఎస్సైగా నియమించారు. పేరూరు ఎస్సై జీ రమేశ్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు. జోన్-4కు అ టాచ్‌గా పనిచేస్తున్న టీవీఆర్ సూరిని మంగపేట ఎస్సైగా, అక్కడ పనిచేస్తున్న రవికుమార్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు. వీఆర్‌లో ఉన్న కే తిరుపతిరావును వెంకటాపురం(నూగూరు) స్టేషన్ ఎస్సైగా, అక్కడ పనిచేస్తున్న రేక అశోక్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు. నార్లాపూర్ ఎస్సైగా పనిచేస్తున్న ఎనిగల వెంకటేశ్‌ను కన్నాయిగూడెంకు బదిలీ చేసి, అక్కడ పనిచేస్తున్న ముప్పు సురేశ్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు. వెంకటాపూర్ ఎస్సై సీహెచ్ రాజును వీఆర్‌కు బదిలీ చేసి, కొడిశాల ఎస్సై జక్కుల సతీశ్‌ను వెంకటాపూర్ ఎస్సైగా బదిలీ చేశారు.

గోవధ జరగకుండా చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న సిరికొండ బలరాం

ములుగు రూరల్, జూన్ 16 : బక్రీద్ పండుగ సోమవారం ఉన్నందున గోవధ జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సరికొండ బలరాం అన్నా రు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గోవు హిందువుల ఆరాధ్య దైవమని తెలిపారు. ఎక్కడ కూడా గోవధ కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని హైకోర్టు చెప్పిందని పేర్కొన్నారు. కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు జినుకల కృష్ణాకర్‌రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతిరెడ్డి రవిరెడ్డి, సీనియర్ నాయకులు ఎల్కతుర్తి శ్రీహరి, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి హరీశ్, కార్యదర్శి రాకేశ్, నరేశ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

మంగపేట, జూన్ 16 : మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద సెక్షన్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే విద్యుత్ ప్రజావాణిని మండలంలోని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏఈ గుర్రాల ప్రశాంత్‌రెడ్డి ఆదివారం తెలిపారు. బక్రీద్ పండుగకు సెలవు అయినప్పటికీ ప్రజావాణి ఉంటుందని, విద్యుత్ సరఫరా, బిల్లులు తదితర సమస్యలేమైనా ఉన్నతాధికారులకు విన్నవించుకోవాలని కోరారు.

ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి

కృష్ణకాలనీ: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని విద్యుత్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు టీజీఎన్‌పీడీసీఎల్ భూపాలపల్లి ఎస్‌ఈబీ మల్చూర్‌నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని మండల కేంద్రాల్లోని విద్యుత్ కార్యాలయాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ కార్యాలయంలో సాయంత్రం 3గంటల నుంచి 5గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

గ్రానైట్‌తో రామాలయ నిర్మాణం

కల్యాణ మండప నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సభ్యులు

మహదేవపూర్, జూన్ 16 : మండల కేంద్రంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని గ్రానైట్‌తో నిర్మిస్తున్నారు. అందులో భాగంగా రూ. 60 లక్షల వ్యయంతో చేపట్టే కల్యాణ మండల నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బెంబెరి దేవరావు మాట్లాడుతూ మొదటి దశలో గర్భాలయం, అంతరాలయం పనులు చకచక సాగుతున్నాయని, కర్ణాటకలోని ఉడిపి సమీపంలో నగీశీలతో చెక్కిన గ్రానైట్ రాళ్లను మండలానికి తరలించినట్లు తెలిపారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఆల య కమిటీ రూ. కోటితో రామాలయ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు జగన్మోహన్, బాలయ్య, గౌరె బాపు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మహదేవపూర్, జూన్ 16 : ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు యాదర్ల గట్టయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఉద్యమకారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొలుత తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తిస్తూ ప్రభుత్వం గుర్తింపుకార్డులను ఇవ్వాలన్నారు. ఉద్యమకారుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు, ఉచిత బస్‌పాస్‌లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమంలో పోలీస్ కేసులు ఉన్న వారితో పాటు ఉద్యమంలో కృషిచేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలన్నారు. టఫ్ రాష్ట్ర నాయకుడు ఆయూబొద్దీన్, మండలాధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్, నాయకులు ప్రభాకర్, గట్టయ్య, రమేశ్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఏటూరునాగారం, జూన్ 16: సివిల్‌సప్లై కార్మికుల సమస్యలను వెంటనే పరి ష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికా ర్జున్‌రావు డిమాండ్ చేశా రు. ఆదివారం సవిల్ సప్లై కార్మిక సంఘాల నాయ కుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెంచిన వేతనాలను వెంటనే చెల్లించడంతోపాటు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్నారు. మండలంలోని కుమ్రంభీంనగర్ గొత్తికోయగూడెంను సందర్శించారు. గొత్తికోయలతో మాట్లాడారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. గ్రామాలకు విద్యుత్, రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ పార్టీ నాయకులు నాసర్, రాంబాబు, పాపారావు, ఇరుప లింగయ్య, ఇరుప పుల్లమ్మ, సివిల్ సప్లై కార్మికులు కొమురయ్య, భిక్షపతి, బాబు, కుమార్ పాల్గొన్నారు.

సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్‌కు సన్మానం

మహదేవపూర్ (కాటారం), జూన్ 16 : కాటారంలోని 58 బెటాలియన్ సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కోమల్ ప్రీత్‌కౌర్ బదిలీపై అస్సాం రాష్ట్రంలోని గౌహతికి వెళ్తున్నందున ఆదివారం సీఆర్పీఎఫ్ సిబ్బంది వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అసిస్టెంట్ కమాండెంట్ కోమల్ ప్రీత్‌కౌర్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఆమె సేవలను కొనియాడారు. సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు

భూపాలపల్లి రూరల్, జూన్ 16: సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని బక్రీద్ పండుగ సందర్భంగా రద్దు చేసినట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి దరఖాస్తులు ఇచ్చేందుకు కలెక్టరేట్‌కు రావద్దని సూచించారు.

రామప్పలో సండే సందడి

వెంకటాపూర్, జూన్ 16: మండలంలోని రామప్ప దేవాలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు వివిధ రాష్ట్రాల నుంచి పర్యాటకులు, భక్తులు, అధికారులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయచరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించగా ఆసక్తిగా విని ఆనందం వ్యక్తం చేశారు.